## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 10-02-2016**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు బుధవారం ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ అథారిటీకి ముఖ్యమంత్రి ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం. పురుషోత్తమరెడ్డి వైస్ చైర్మన్ అండ్ సిఇఓగా వుంటారు. కరీంనగర్ పార్లమెంట్ (లోక్ సభ) సభ్యుడు, వేములవాడ, సిరిసిల్ల ఎమ్మెల్యేలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి, ఫైనాన్స్ శాఖ ముఖ్య కార్యదర్శి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్, కరీంనగర్ కలెక్టర్, కరీంనగర్ ఎస్.పి, కరీంనగర్ వెస్ట్ డిఎఫ్ఓ తో పాటు మరో ఆరుగురు ప్రత్యేక ఆహ్వానితులు సభ్యులుగా వుంటారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. అథారిటీ నిర్వహణ కోసం తాత్కాలికంగా 14 మంది సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**సిపిఆర్ఓ టు సిఎం**